సరికొత్త పాత మనుష్యులు!

తలెత్తి చూసేసరికి మరోతల తగిలింది ఎవరోననిచూస్తే, శారద! కళ్ళల్లోంచి పడలేక, అక్కడ ఆగలేక, బరువుగాపడింది ఒక్క కన్నీటిబొట్టు

'ఇటుచూడండి' అంది, రఘు తలను తనవైపు తిప్పుకుంటూ

'.........

మిమ్మల్నే'

'ఊ ....'

'నన్ను......'

'ఉహు .....'

'మీనిర్ణయం ఏదైనా...'

'నువ్వు... .'

'నామీద మీ అభిప్రాయం ఏదైనా '

'ఇంకా......'

'అయితే, విన్నరన్నమాట నేను చెప్పదలచుకున్నది నాలో ఉండిపోవాలన్న మాటేనా?'

'ఇది నువ్వుచెప్పకపోయినా ..'

'మీ మనసు మార్చుకోమనటంలేదు'

'మనస్సా? నాకా? నువ్వు ఉంచావంటావా?'

'అంతమాట అనకండి'

'ఏమీ అననులే నువ్వూ ఏమీ

'ఎట్లా అనగలుగుతున్నారు, మీరు యీ మాటలు?'

'నిజమే నా తెలివి తక్కువ దనానికి నాకే......'

'మీరు వినక తప్పదు అయితే'

'కట్టుకథా?'

'బ్రతుకుకథ'

'కనిపిస్తూంటే గట్టెక్కి మూడాలంటావా?'

'సామెత బాగానేఉంది కాని

'నిప్పులేందే పొగరాదంటారు'

'క్షమించండి మనిషికి మనిషి అర్థం కారంటారుగూడాను'

ఈసారి రఘు తలపైకెత్తి చూసేసరికి చుట్టుపక్కల ఎవ్వరూలేరు పట్టపగలే చీకటిలాగ పెరిగిన చెట్లుతప్ప

2

నాటకంలో డైలాగ్‌లాగ వాళ్ళిద్దరూ మాట్లాడుకోవడం ఎలా ఉన్నా, వాళ్ళ

మురళీధర్

జీవితాలు మాత్రం ఉండవలసినట్లుగా లేవు ఆ లేక పోవడానికి వాళ్ళిద్దరే కారణం వాళ్ళేకాదు, వాళ్ళస్థానంలో ఎవరున్నా ఒప్పుకోరు. ఇంకమూడో వాళ్ళెవరైనా అయితే అసలే ఏమీ చెప్ప లేరు

ఎవరిసమస్యలు వాళ్ళ కర్ధంకావు. ఇంకొకళ్ళ యితరుల సమస్యలకు పరి ష్కారం చూపించలేరు మనం నిర్ణ యాలకు వచ్చేసిన తర్వాతగాని వాట్లను గూర్చి ఆలోచించడం మొదలెట్టం అప్పుడు మనకు ఎంత ఆలోచించినా, మనం తీసుకున్న నిర్ణయాలే సరియైన విగా కనిపిస్తాయి ఆలోచించి పని చేద్దా మని అనుకుంటాము కాని నిత్య జీవితంలో, పనిచేసిన తర్వాతగాని దాన్నిగూర్చి ఆలోచించం.

వీళ్ళింతగా విపరీతంగా చర్చలో పాల్గొన్న వాళ్ళలా మాట్లాడుకుని విడి పోవడానికి కారణం, వీళ్ళిద్దరూ అతి కొద్దికాలంలో అతిదగ్గరగా రావడమే

ఇంజనీరుగా ఉంటూన్న రఘుకు ఒక్కటే సమస్య మేనమామ కూతురు సీతను ఎట్లా పెళ్ళిచేసుకోకుండా ఉంద టమాఅని సీతను రఘు పెళ్ళిచేసుకోక పోవడానికి ప్రత్యేకమైన కారణంకూడా ఏమీలేదు, ఒక్క మేనమామ కూతురని తప్ప

రఘు ఇంజనీరింగ్ ఫైనల్ యియర్‌లో ఉన్నప్పుడు మేనమామ రామారావుగారు 'ఏరా, ఎప్పుడు చేసు కుంటావురా' అని అడిగాడు మాట వరసకు, సెలవలకి యింటికి వెళ్ళి నప్పుడు. రఘుకు మొదటిసారిగా తెలి సింది తను 'మేరేజి మార్కెట్' లోకి వెళ్ళకుండానే పెళ్ళి చేసుకునే రోజు వచ్చేస్తోందని దీనికి, ఏదో పొందానని సంతోషించాలో లేక ఏదో పోగొట్టు కున్నానని విచారించాలో అర్ధంకాలేదు రఘుకు అభిమానం దెబ్బతింటుందేమో ననే అనుమానం కలిగింది రఘుకు మొదటిసారిగా

'అంటే, నేను ఒప్పుకున్నాననేనా ఏమిటి ?'

'నువ్వు యిప్పుడు కొత్తగా ఒప్పు కునే దేమిటి ?'

'అంటే, మీ ఉద్దేశం...'

'ఇప్పుడు కొత్తగా, ఏమీతెలియనట్లు అడుగుతున్నా వేమిటోయ్ ? మీ అమ్మ నా చెల్లెలేగా ? మీ నాన్న నాకు బావేగా? వాళ్ళులేనంతమాత్రాన, వాళ్ల అన్నమాట వృధా అవుతుందని ఎట్లా అనుకునేది ?'

'కాని నాకు పెళ్ళిచేసుకునే ఉద్దేశం లేదు మామయ్యా '

'చదువుకుంటున్నప్పుడు ఆ ఉద్దేశం ఉండకపోవడం మంచిదే ననుకో '

'అదికాదు మామయ్యా '

'సరేలే, శుభ్రంగా చదువుకుంటూన్న వాడికి నేను లేని సమస్యను దేనికి తెచ్చి పెట్టటం' అన్నాడు

ఊరు నుంచి వచ్చేసి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి హాస్టలు గదిలో ఒక్కసారి హాయిగా గాలి పీల్చుకున్నాడు. ఏదో ఆపద తప్పిపోయినట్లు.

ఇక్కడి దాకా జరిగి ఊరుకో లేదు. రఘు అయితే ఖర్చు రాసేశాడు గాని, వాళ్ళ మామయ్య, రామారావుగారు మాత్రం రఘుని ఖర్చు రాసెయ్య లేదు దానికి బదులు యిదంతా రఘుయొక్క బుద్ధిమంత తనంగా, చదువుమీద అతనికి ఉండే శ్రద్ధకు నిదర్శనంగా భావించాడు

గిరుక్కున పరీక్షలు అయిపోయాయి ప్రతిఏడూ వచ్చినట్లే వేసంగి సెలవులు వచ్చాయి కూడాను కాని యీసారి సెలవులకి రఘు విజయవాడ వెళ్ళలేదు. స్నేహితులమంతా కలసి కలకత్తా వెడుతున్నామని మామయ్యకు ఉత్తరం రాశాడు

ఆ రైలుకు విజయవాడ స్టేషనుకు వచ్చాడు రామారావుగారు.

'అదికూడా వస్తానంది స్టేషనుకు'

'ఎందుకో' అని అందామనుకున్నాడు రఘు

'సీతను చూసి చాలా రోజులైంది ఇప్పుడెట్లా ఉందో? మూడు సంవత్సరాల క్రితం సన్నగా, నల్లగా ఉండేది ఆ మధ్య చూసేసరికి, అనుకున్నంత అసహ్యంగా లేదనిపించింది మరి.. వద్దామనుకునే



(వేటనుంచి తిరిగివస్తూ)

ప్యూను ఆయన పట్టిన కుందేటికి మూడే కాళ్లు కనకనే ఈ మూడుకాళ్ళది దొరికింది. లేకపోతే నాలుగు కాళ్ళదిఆయనకి దొరుకుతుందేమిటి?

బదులు వచ్చి ఉంటే? ఎంత నిర్లక్ష్యం?' అనుకున్నాడు రఘు తనలో తను.

బయటకి మాత్రం 'ఊ...' అన్నాడు

రైలు కదిలి వెళ్ళిపోయింది రామారావుగారిని ప్లాట్‌ఫారం మీద దిగవిడిచేస్తూ

కొద్దిరోజుల తర్వాత రిజల్ట్సు వచ్చాయి రఘు పాస్ అయ్యాడు వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టులో జూనియర్ ఇంజనీర్‌గా వేశారు

మొదట నెల జీతం పుచ్చుకోంగానే రాశాడు మామయ్యకు ఉత్తరం

'భగవంతుడి దయవల్ల యిక్కడ అంతా బాగానే ఉన్నాం జూనియర్ ఇంజనీర్లం కొందరం కలిసి 'మెస్' మొదలెట్టాం నేను కులాసా మీరు వీలు చూసుకుని యిక్కడకు వస్తే ప్రాజెక్టు చూసినట్లు ఉంటుంది...'

ఉత్తరం అందుకున్నదే తడవుగా వచ్చేశాడు రామారావుగారు. ఆయన

అంత వెంటనే బయలుదేరి వస్తారని అనుకోక పోవడంవలన కొంచెం గాబరా గానే అన్నాడు రఘు

'ఒక కార్డుముక్క అయినా రాయ కుండా వచ్చాశావేమిటి మామయ్యా?'

'నీ దగ్గరకు రావటానికి కార్డు దేనికిరా ?'

'అహ .. అదికాదు ? కనుక్కోవ డానికి యిబ్బంది కలిగిందేమోనని ?'

'అబ్బే ఇబ్బందేముంది, యిందులో? బస్సు దిగగానే కూలివాడు తీసుకు వచ్చే శాడు సరాసరి '

'కాళ్ళు కడుక్కో, మామయ్యా. నేను 'మెస్'కి వెళ్ళి చెప్పివస్తాను, ఆదివారం కూడాను యీ వాళ' అంటూ వెళ్ళాడు రఘు

మెస్‌లో భోజనం చేసి గదికి వచ్చే శారు యిద్దరూ సాయంత్రంకాకముందే ప్రాజెక్టూ, అక్కడి శిల్పాలూ అవీ చూపించాడు రఘు

రాత్రి రూమ్‌కు వచ్చిన తర్వాత రఘుతో కొన్ని విషయాలు చెప్పక తప్ప లేదు రామారావుగారికి కొంచెం కునుకు తీస్తూంటే అన్నారాయన

'మెస్‌లో భోజనం చేస్తూన్నంత సేపూ నాకు బాధ అనిపించిందోయ్.'

'అందరితో బాటే మరి '

'అందరిమాట ఎట్లా ఉన్నా, నీ ఖర్మం ఏం కాలిందని ?'

'అంటే ?'

'ఆ వేసే మూడు ముళ్ళూ వేశానని పిస్తే నీకు అవస్థా అక్కర్లేదు, నాకు ఆందోళనా అక్కర్లేదు '

'అదికాదు మామయ్యా ' .

'ఇంక ఏమిటి ఆలస్యం ? ఎంతకాల మని దాన్ని పెట్టుకుని కూర్చుంటాము యింట్లో? చదువా అంటే స్కూలు ఫైనలుతో ఆపుచేస్తిమి ఇంకా చదివించనా వద్దా అంటే నువ్వు 'ఊ...ఆ...' అనక పోతివి.. ?'

'ఏమిటి మామయ్యా, నేను ఎప్పుడో చెప్పానుగా, యీ పెళ్ళి చేసుకోనని ?'

రామారావుగారికి ఏమీ వినిపించలేదు ఒక్క క్షణం ' ఒక్కసారి వంట్లో రక్తమంతా మెదడులోకి ఎగదట్టిన ట్లయింది

బుర్ర వెడిపోయిన వాడికి మల్లే—

'ఏమిటి, నువ్వన్నది '' అన్నాడు

మళ్ళీ చెప్పాడు రఘు మాట పొల్లు పోకుండా

'అయితే నువ్వు యింత కాలంబట్టీ చేసుకో నన్నది సీతనేనన్న మాట ''

'దీని కింత ఆశ్చర్యం ఎందుకు మామయ్యా "'

రామారావుగారికి తుబుక్కున ఉస్మోసి లేచిపోదా మనిపించింది చేతులో ఏది ఉంటే అది విసిరేద్దా మనిపించింది. ఉన్నపళంగా ఆ 'మెస్' కూలి, దాన్లో రఘు ఒక్కడే కూరుకుపోతే బాగుండు ననిపించింది కాని అనుభవం అడ్డొచ్చి

ఆగమని చెప్పింది. అంత ఉద్రేకం అన్ని వేళలా తగదని తనబుద్ధి తనకే నచ్చ జెప్పటంతో కాస్త తమాయించుకున్నాడు

'చూడు నాయనా. ఏదో ఉద్రేకంలో అనెయ్యగానే సరిపోలేదు కాస్త ఆలో చించుకో ఈ సంబంధాలు తెంచుకుంటే అంత తేలికగా తెగిపోయేవి కావు

'ఏమిటో మామయ్యా. నాకు ఆ ఉద్దేశ్యం లేదు

'సరే. నేను వెళ్ళొస్తాను మరి

'ఎక్కడికి మాయయ్యా '

'మునుపు కంట్రాక్టులు చేస్తున్నప్పుడు నా పార్టనర్‌గా ఉన్న మురహరిరావు యిప్పుడిక్కడ కంట్రాక్టులు చేస్తున్నాడు ఇక్కడకు వస్తున్నట్లు చెప్పానులే. మొన్న ఏదో పనిమీద ఆయన విజయవాడ వచ్చి నన్ను కలిసినప్పుడు అడ్రసు యిచ్చి తప్పకుండా కలుసుకోమన్నాడు అదిగాకుండా. అతనితో పనికూడా ఉందిలే వెళ్ళొస్తాను' అని వెళ్ళి పోయాడు

ఇంక రఘు ఏమీ అనలేక పోయాడు అనడానికి ఏమీలేదు కూడాను నిజానికి రఘుకు ఒకరకంగా నెత్తిమీద నుంచి బరువు దించేసినట్లయింది

'అమ్మయ్య వదిలిపోయింది గొడవ ఇంక నాకు ఎంతైనా స్వేచ్ఛ' అను కున్నాడు. అంతకుముందు దాకా దాన్ని ఎవరో అరికట్టినట్లుగా భావిస్తూ

బరువు దిగిపోయిందని తెలుసుకున్న రఘుకు వళ్ళంతా తేలికైపోయిన ట్లయింది కాని అంత తేలికదనాన్ని ఏం చేసుకోవడం? ఏ రకంగా యీ స్వేచ్ఛను సద్వినియోగం చెయ్యడం? ఎవర్ని ప్రేమించడం? ఎందుకు ఊరుకోవటం?

ఈప్రశ్నలన్నీ గుచ్చుకునీ గుచ్చుకోని శరాల్లాగ గుచ్చుకున్నాయి రఘుని ఎట్లాగైనా సరే తను మామూలు వాళ్ళ కన్నా భిన్నంగా ప్రవర్తించాలి పెద్ద వాళ్ళు కుదిర్చిన. మాటిచ్చిన పెళ్ళిళ్ళు చేసుకోగూడదనే మోడ్రన్ అభిప్రా యాన్ని అమాంతం అనాలోచితంగా మింగేశాడు

అంతకుముందు దాకా అదే సందులో ఉంటూ స్కూలులో టీటరుగా పని చేస్తూన్న శారద రఘుని ఆకర్షించినా, స్వేచ్ఛలేదని అనుకుంటూన్న బుర్ర కాబట్టి ఆ ఆలోచనలను దగ్గరకు రానియ్య లేదు రఘు కాని యిప్పుడో? ఇప్పుడింక ఆ గొడవే లేదు శారదనే ఏమిటి. తను ఎవర్నయినా అమాంతం ప్రేమించే సెయ్యొచ్చు కాని చిక్కొచ్చిందే? శారద తనను ప్రేమించవద్దూ ఛ ఛ. తనంతట వాడు తను ' చదువుకున్న వాడూ. మంచి ఉద్యోగం చేస్తున్న వాడూను తన కేం? అసలు తనకు యీ అనుమానం రావడమే తప్పు ఆత్మ విశ్వాసానికి ఆత్మహత్య! రోజూ యిటే వెడుతూ

ఉంటుంది శారద ఒక రోజున పెద్ద మనిషిలాగ పిలిచి మాట్లాడేస్తేనో? నో నో ..'

ఇట్లా ఆలోచిస్తూంటే, ఆ అమ్మాయి తన ఆఫీసు సూపరింటెండెంటూ ఒకే యింట్లో అద్దెకున్నట్లు జ్ఞాపకానికివచ్చి 'ఏమిటి యీకలిసిరావటం' అనుకున్నాడు రఘు

అవాళ 'సైట్' మీదకు వెళ్ళటం మానేసి ఆఫీసుపని ఏదో చూసుకున్నాడు. సాయంత్రం అయిదుగంటలు కాగానే అందరితో బాటు కలిసి బయటకు వచ్చేస్తూ, ఆఫీసు సూపరింటెండెంట్ వైపుతిరిగి సన్నగా నవ్వుతూ ఏదో మాట్లాడాడు ఇద్దరూ రోడ్డుమీద కొంత దూరం నడిచి, ఆయన యింటిదగ్గరకు రాగానే 'కాస్సేపుకూర్చుని వెడుదురు గాని రెండి' అన్నాడు ఆ అన్నదే తడవుగా లోపలకు వెళ్ళాడు రఘు కాఫీ అదీ పుచుకున్న తర్వాత, అదీ యిదీ మాట్లాడుకుని వెళ్ళబోతూంటే శారద హాలులోకి రావడం తటస్థించింది పక్క గదిలోంచి

శారద వాళ్ళతో 'పేయింగ్‌గెస్ట్' గా ఉంటున్నట్టూ, అక్కడ గరల్స్ హైస్కూల్లో పనిచేస్తున్నట్టూ పరిచయం చేసాడు రఘుకు

శారదతో పరిచయం చేసుకుని వెళ్ళి పోయాడు రఘు ఇంటికి వెళ్ళగానే ఏదో చాలా ఉత్సాహంగా ఉన్నట్లు కనిపించింది మర్నాటినుంచీ, ఏమాత్రం తీరిక దొరికినా శారదతో ఆ సమయాన్ని పంచుకోవడం మొదలెట్టాడు

శారదలో అందరికన్న 'మోడై ఎక్కువ చాలా నిండుగా కనిపిస్తుంది కొద్దిగా మాట్లాడుతుంది మాట్లాడిన ప్రతిమాటా తూచితూచి వాడిందా అని పిస్తుంది రఘును ముఖ్యంగా ఆకర్షించింది శారదలోని 'సింప్లిసిటీ', సన్నని చిరునవ్వును

రఘులో, మేనమామ కూతురు సీతను చేసుకోవద్దనే భావం పాతుకు పోయినప్పటినుంచి, మిగతా వాళ్ళు ఎవరైన బాగానే కనిపిస్తున్నారు అందులో శారద కాస్త చదువుకున్నదీ, ఉద్యోగంచేస్తున్నదీ కూడాను చాలా 'ఐడియల్' గాను 'మోడ్రన్' గానూ ఉంటుందనుకున్నాడు రఘు

అయిదారునెలలు బాగానే గడిచాయి ఇద్దరూ కలసిమెలసి తిరగటమూ, చాలా సార్లు కలిసి హోటల్లో భోజనం చెయ్యటమూ, సినిమాకి వెళ్ళడమూ జరిగాయి

ఒక ఆదివారం సాయంత్రం రఘు శారదాను చాలా గుచ్చి గుచ్చి ప్రశ్నలు వేసాడెందుకో శారదకు ఓ పట్టాన కోపంరాదు కాని ఆ ప్రశ్నలను వింటూంటే, వాట్లకు అర్థం ఉన్నట్లు కనిపించలేదు శారదకు

'మీ బంధువుల్లోని సంబంధాలు రెండు మూడు తప్పిపోయాయటగా?'

'ఊఁ . '

'ఎందుకనో?'

'ఊఁ '

'సమాధానం చెప్పడం యిష్టంలేదా ఏమిటి? పోనీ అదైనా చెబితే '

'మీకు ఆ అనుమానం దేనికి వచ్చిందసలు?'

'ఏదోదాస్తున్నావు, నాకు చెప్పకుండా'

'మీకు అక్కర్లేనిది నేను మునుపు ఏమిటి?నాపూర్వ జన్మఏమిటి? వాట్లతో మీకేమిటి పట్టింపు?'

'మనం వివాహబంధంలోకి రాబోతూన్నప్పుడు, నాకు యివన్నీ తెలియొద్దూ?'

'చాలు లెండి, నవ్వొపోతారు ఇప్పుడు యింత గుచ్చిగుచ్చి అడుగు తున్నారు, నిజంగా మనిద్దరంగనక . '

'ఊఁ .. .చెప్పేయ్, చెప్పదలుచుకున్న దేమిటో'

'అవసరం ఉన్నదను కోవడంలేదు మిమ్మల్ని నేనేమీ ప్రాధేయపడలేదే?'

'నే నన్నా, నా మాటఅన్నా నీకు లక్ష్యం లేదన్నమాట '

'అనుమానాలున్నవాళ్ళు దూరంగానే ఉండటం మంచిదనుకుంటా '

'అదికాదు శారదా, నేను మేనమామ కూతుర్ని కాదన్నది '

'నాకోసం అని నమ్మ మంటారా?'

ఇద్దరూ కాస్సేపు మాట్లాడు కోలేదు ఇంక యిద్దరికీ ఏదోఒకటి మాట్లాడు కోక తప్పలేదు



"శాస్త్రిగారూ మీరు ఈ పూట మా ఇంటికి భోజనానికి రావాలి "

"రేపు పెట్టుకోగూడదూ?"

"ఏం? ఈవేళ మరెవరైనా పిలిచారా?"

"చిత్తం మీ భార్యగారు ఈ వేళ నన్ను భోజనానికి రమ్మని ఇంతకుముందే చెప్పారు "

అసలు యిద్దరూ ఒకళ్ళకు తెలియకుండా ఒకళ్ళు చాలా 'సీరియస్' గా వివరాలు సేకరించారు అసలు యీ 'స్పేడ్ వర్క్' అంతా పెద్దవాళ్ళు చేసి పెట్టి, అన్నీ సరిగ్గా ఉన్నమీదట లాంఛన ప్రాయంగా ఒకళ్ళకొకళ్ళని అందరి సమక్షంలో చూపించి ముడిపెట్టేసేవారు ఇష్టం లేక పోయినా, కొత్తలో ముక్కినా, మూలిగినా, తర్వాత, జీవితంతో వచ్చినట్లే రాజీకి వచ్చేసేవారు

కాని వీళ్ళు అందరికన్నా భిన్నంగా ప్రవర్తిద్దామనుకున్నారు మా మూలు కన్న భిన్నంగా ప్రవర్తించాలంటే, కేవలం అనుకోవడం చాలదు వానికి

సరిపడిన మానసిక స్తోమత ఉండాలి క్రొత్తని ఆహ్వానించడానికీ, ఎదటి వాళ్ళ తప్పులు క్షమించడానికీ సిద్ధపడిఉండాలి

సమస్యలకు పరిష్కారమార్గం దొరకని వాళ్ళు చాలా మంది కాని సమస్యలు లేనివాళ్ళు హాయిగా ఉన్నారనుకోవడం కన్న, వాళ్ళనుకదల్చే సరియైన సమస్యలు లేకపోవడమే వాళ్ళపాలిట ఒక పెద్ద సమస్యగా పరిణమించవచ్చని చాలా మందికి తెలియదు

'మరిమనం' అన్నాడు రఘు, ఏమీ అనడానికి తోచక

'మనం శుద్ధ మామూలు మనుషులం మీరు బి యి పాసై జూనియర్ ఇంజనీరూ, నేను స్కూలు ఫైనల్ పాసై, ట్రయినింగు పాసై పంతులమ్మనైనాను మీరు మేనమామ కూతుల్ని చేసుకోకుండా ఒక క్రొత్తదారి తొక్కాలనుకున్నారు నేను చిన్నవాడైనా రెండో పెళ్ళి వాడిని చేసుకోననీ, బాంక్ గుమాస్తా ఉద్యోగం చేస్తూన్న మా బంధువుల్లో అబ్బాయిని చేసుకోననీ భీష్మించి యీ ఊరువచ్చి పంతులమ్మ ఉద్యోగంలో చేరాను అసలు మనకి... ..'

'మీరు అనవసరంగా యింకొకళ్ళ మీద అభిప్రాయాల్ని ఎందుకు యిస్తారు?'

'ఇంకా చెప్పాలంటే .చెప్పాలంటే ఏమిటి, చెప్పితీరాలనుకుంటూ మన మధ్య పెరిగిన స్నేహం, మన మనస్సులోని అంతరాల్ని దూరం చెయ్యలేకపోయింది మనం ఎప్పుడూ, యింకొకళ్ళని గూర్చి ఆలోచిస్తున్నామనుకుని మనల్ని గూర్చి మాత్రమే మనం ఆలోచించుకున్నాం '

మళ్ళా కాస్సేపటిదాక యిద్దరూ మాట్లాడుకో లేదు ఇంకా కాస్సేపయ్యేసరికి, ఒకళ్ళకొకళ్ళు యింకా బాగా అర్థమయ్యారు లాగా ఉంది ముభావంగా, తెచ్చిపెట్టుకున్న బుద్ధిమంతతనంతో వెనక్కివెళ్ళిపోయారిద్దరూ '

Printed and Published by A Sudhakar Rao from Yuva Press, 5-9-88, Public Garden Road, Hyderabad-1 Controlling Editor Sri "CHAKRAPANI"